వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి ఆత్మహత్య

వినాయక్‌నగర్, జనవరి 16: ఉరేసుకొని ఇద్దరు ఆత్మహత్య చేసుకున్న ఘటనలు నగరంలోని ఐదో ఠాణా పరిధిలో గురువారం వెలుగుచూశాయి. ఎస్సై గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగారంలోని వడ్డెర కాలనీకి చెందిన మక్కల లక్ష్మణ్(29) అప్పుల బాధతో మద్యానికి బానిసై ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మోపాల్ మండలం న్యాల్‌కల్‌కు చెందిన పొట్టేగారి శ్యామ్‌రావు(55) కొడుకు అయ్యప్ప మాల ధరించాడు. మద్యం తాగే అలవాటు ఉన్న శ్యామ్‌రావు.. కొన్ని రోజులుగా మద్యం లేకపోవడంతో మానసికంగా కృంగిపోయి గ్రామ శివారులోని వేప చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై తెలిపారు. మృతుల కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

పిల్లలను పనిలో పెట్టుకోవద్దు

కోటగిరి, జనవరి 16: బడీలు పిల్లలు పాఠశాలల్లో ఉండాలని, పనిలో పెట్టుకోవద్దని బాలల సంరక్షణ కమిటీ బాధ్యులు సూచించారు. కోటగిరిలోని దుకాణాల వద్దకు గురువారం వారు వెళ్లి యజమానులకు అవగాహన కల్పించారు. పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. బోధన్ టౌన్ ఎస్సై అహ్మద్, పోలీస్ సిబ్బంది శివకృష్ణ, రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.

చైన్ స్నాచింగ్ నిందితుల అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై హరిబాబు

వినాయక్‌నగర్, జనవరి 16: నగరంలోని త్రీ టౌన్ పరిధిలో ఈనెల 4వ తేదీన చైన్‌స్నాచింగ్‌కు పాల్పడిన ఇద్దరు నిందితులను గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై హరిబాబు తెలిపారు. గౌతంనగర్‌కు చెందిన పాత నేరస్తుడు సాయితోపాటు అతడికి సహకరించిన కీర్తి రాజ్‌ను అరెస్టు చేశామన్నారు. వారి నుంచి 1.7 తులాల బంగారు గొలుసు రికవరీ చేసినట్లు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి, జైలుకు తరలించినట్లు వెల్లడించారు.

వార్డుల పరిశీలన

రోగితో మాట్లాడుతున్న సూపరింటెండెంట్ శ్రీనివాస్

ఖలీల్‌వాడి, జనవరి 16: నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఉన్న పలు వార్డులను దవాఖాన సూపరింటెండెంట్ శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. రోగులతో మాట్లాడి.. వారికి అందుతున్న చికిత్స గురించి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ఆయనవెంట పలువురు వైద్యులు ఉన్నారు.

సర్వే సమగ్రంగా చేపట్టాలి

- క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు
- రెండు మండలాల్లో సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్

మల్లారంలో సర్వే తీరును పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

సిరికొండ/ధర్పల్లి, జనవరి 16: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత(రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర సంక్షేమ పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమగ్ర వివరాలు సేకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు సంబంధిత అధికారులు, సర్వే బృందాలకు సూచించారు. వివరాలను క్రమ పద్ధతిలో నమోదు చేసుకోవాలని, దీంతో డాటా ఎంట్రీలో పొరపాట్లకు అవకాశం ఉండదన్నారు. సిరికొండ, ధర్పల్లి మండలాల్లోని పెద్ద వాల్గోట్, సిరికొండ, మైలారం, దుబ్బాక, ధనంబండాతండాలను ఆయన గురువారం సందర్శించారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో చేపడుతున్న సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వే చేపట్టే విధానంపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఫీల్డ్ వెరిఫికేషన్ వేగంగా చేపట్టాలని ఆదేశించారు. ఆధార్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తు, సామాజిక ఆర్థిక సర్వే వివరాలతో క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను సరి చూసుకోవాలన్నారు. రైతుభరోసా పథకానికి సంబంధించి నాలా కన్వర్షన్, భూసేకరణ, లేఅవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను సర్వే నంబర్ల వారీగా పరిశీలించాలని, భూభారతి (ధరణి) పోర్టల్, గూగుల్ మ్యాప్‌ల ఆధారంగా వాస్తవ వివరాలను నిర్ధారణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అర్హుల జాబితా రూపకల్పనలో ఏమైనా సందేహాలుంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఫీల్డ్ వెరిఫికేషన్ బృందాలకు సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన బృందాల పనితీరును మండల స్థాయిలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. కలెక్టర్‌వెంట నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్, సిరికొండ మండల స్పెషల్ ఆఫీసర్ నాగురావు, ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, సిరికొండ, ధర్పల్లి తహసీల్దార్లు రవీందర్, మాలతి తదితరులు ఉన్నారు.

సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్..

జక్రాన్‌పల్లి/ డిచ్‌పల్లి, జనవరి 16: అవకతవకలు లేకుండా సర్వే నిర్వహించాలని అదనపు కలెక్టర్ అంకిత్ కుమార్ సిబ్బందికి సూచించారు. జక్రాన్‌పల్లి మండలంలోని అర్గుల్, డిచ్‌పల్లి మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లిలో సిబ్బంది నిర్వహిస్తున్న సర్వేను ఆయన తనిఖీ చేశారు. అర్హులైన నిరుపేదలకు లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. అర్గుల్‌లో జక్రాన్‌పల్లి తహసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో సతీశ్‌కుమార్, ఏవో దేవిక, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్, ఖిల్లా డిచ్‌పల్లిలో తహసీల్దార్ ప్రభాకర్, ఏవో సుధామాధురి, ఆర్ఐ సంతోష్, సర్వేయర్ సతీశ్, సీనియర్ అసిస్టెంట్ షబ్బీర్, ఏఈవోలు వంశీ, సతీశ్, కార్యదర్శి వినయ్ పాల్గొన్నారు.

అడ్మిషన్లు రెన్యూవల్ చేసుకోవాలి

ఖలీల్‌వాడి, జనవరి 16: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరం, పీజీ సెకండియర్ అడ్మిషన్లు రెన్యూవల్ చేసుకోవడానికి ఈనెల 25 చివరి తేదీ అని గిరిరాజ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామ్మోహన్‌రెడ్డి, కో-ఆర్డినేటర్ రంజిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ ఫస్టియర్ సెమిస్టర్ 1(2019-2024 బ్యాచ్), సెకండియర్ సెమిస్టర్ -3 (2019-2023), థర్డియర్ సెమిస్టర్ -5 (2019-2022) 2017-2018 సంవత్సర రీ అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు కూడా ఈనెల 30లోగా పరీక్ష ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. రూ.500 అపరాధ రుసుముతో ఫిబ్రవరి 10 వరకు చెల్లించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు www.braouonline.inలో సంప్రదించాలని సూచించారు.

రేపు సంగీత విభావరి

సుభాష్‌నగర్, జనవరి 16: త్యాగరాజ స్వామి జయంతిని పురస్కరించుకొని స్వర సౌరభం ఆధ్వర్యంలో శనివారం సంగీత విభావరి నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు ఆయాచితం నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాక్ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. సంగీతప్రియులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

క్రీడా సామగ్రి పంపిణీ

డిచ్‌పల్లి, జనవరి 16: మండలంలోని డిచ్‌పల్లి తండాకు చెందిన రాథోడ్ యూత్ సభ్యులకు ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి గురువారం క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. వాలీబాల్, నెట్ కిట్‌ను క్రీడాకారులకు అందజేశారు. యువత సన్మార్గంలో నడువాలని, ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడొద్దని సూచించారు. గ్రామీణ క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు. కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి సంజీవ్ రెడ్డి, తండా యువకులు, యూత్ సభ్యులు గద్దర్, గణేశ్, నితిన్, అనిల్, సిద్ధు, దినేశ్, సందీప్, అర్జున్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

రుద్రూర్, జనవరి 16: ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఎస్సై సాయన్న అన్నారు. రుద్రూర్‌లో గురువారం రాత్రి వాహనాల తనిఖీ చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని పట్టుకొని జరిమానా విధించారు. అనంతరం బొప్పాపూర్‌లో పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. మూఢ నమ్మకాలు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నారోజి గంగారాం, ఏఎస్సై రాజు తదితరులు పాల్గొన్నారు.

విలీన సభ పోస్టర్ల ఆవిష్కరణ

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ బాధ్యులు, కార్మికులు

డిచ్‌పల్లి, జనవరి 16: భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో కొత్తగూడెంలో శనివారం నిర్వహించనున్న విలీన సభ పోస్టర్లను మండలంలోని ఘన్‌పూర్‌లో గురువారం ఆవిష్కరించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి జేపీ గంగాధర్, కార్మికులు యాదమ్మ, గంగమ్మ, జె.స్వప్న, లలిత, సరళ, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పలువురికి జైలు శిక్ష

వినాయక్‌నగర్, జనవరి 16: నగరంలోని రూరల్ పోలీస్‌స్టేషన్, రెండు, ఐదో టౌన్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో సంబంధిత ఎస్సైల ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రూరల్ ఏరియాలో పదిమంది, టూ టౌన్ ఏరియాలో ముగ్గురు, ఐదో టౌన్ ఏరియాలో ఒకరిపై కేసులు నమోదు చేశారు. వారిని సెకండ్ క్లాస్ మార్చింగ్ కోర్టు మెజిస్ట్రేట్ ఎదుట గురువారం హాజరుపరిచారు. వారిలో ఐదుగురికి జైలు శిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు వెలువరించారు. మిలిగిన వారికి జరిమానా విధించారని ఎస్సైలు యాసిర్ అరాఫత్, గంగాధర్, మహ్మద్ ఆరీఫ్ తెలిపారు.

డయల్ 100ను దుర్వినియోగం చేసినందుకు..

సిరికొండ, జనవరి 16: డయల్ 100ను దుర్వినియోగం చేసిన బండి అశోక్, బండి మహేశ్‌కు ఆర్మూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దత్తు గంగాధర్ రెండు రోజుల జైలు శిక్ష విధించారని ఎస్సైరాము గురువారం తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఎనిమిది మందికి జైలు శిక్ష విధించారన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసీ ఆఫీసర్

ఖలీల్‌వాడి, జనవరి 16: డయల్ యువర్ ఆర్టీసీ ఆఫీసర్ కార్యక్రమాన్ని నేడు(శుక్రవారం)నిర్వహించనున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం జ్యోత్స్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లావాసులు సాయంత్రం నాలుగు నుంచి ఐదు గంటల వరకు నిజామాబాద్ ఆర్ఎం 9959226011, ఆర్మూర్ 9959226019, బోధన్ 9959226001, నిజామాబాద్ -1 డిపో 99592206016, నిజామాబాద్-2డిపో 9959226017, కామారెడ్డి 9959226018, బాన్సువాడ 9959226020 నంబర్లుకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు.

సదరం క్యాంప్‌నకు హాజరుకావాలి

ధర్పల్లి, జనవరి 16: స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులు తమ మొబైల్‌కు వచ్చిన సమాచారం మేరకు సదరం క్యాంప్‌నకు హాజరుకావాలని ఎంపీడీవో బాలకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. క్యాంప్‌లు ఈనెల 22 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలు మొబైల్‌కు పంపించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్, జిరాక్స్ సర్టిఫికెట్లు, మెడికల్ రిపోర్టులతో హాజరు కావాలని సూచించారు.

వేయి గొంతుకలు.. లక్ష డప్పులు రథయాత్ర

మాట్లాడుతున్న రథయాత్ర బాధ్యుడు

ఖలీల్‌వాడి, జనవరి 16: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వేయి గొంతులకు.. లక్ష డప్పులు రథయాత్ర నగరంలో గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రథయాత్ర నాయకులు మచ్చ దేవేందర్, అందె భాస్కర్, జిల్లా ఇన్‌చార్జి వెంకటస్వామి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా వందలాది మంది డప్పు కళాకారులు పాల్గొని రథయాత్రను విజయవంతం చేయడం అభినందనీయన్నారు. మాదిగ కళామండలి జిల్లా అధ్యక్షుడు మహేందర్, మండల అధ్యక్షుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

వినాయక్‌నగర్, జనవరి 16: నగరంలోని దుబ్బ ప్రాంతానికి చెందిన చవాన్ పీరాజీ(27) రెండు రోజులుగా కనిపించకపోవడంతో కుటుంబీకులు పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులకు అతడి మృతదేహం గురువారం లభ్యమైంది. దుబ్బ ప్రాంతంలోని ఓ మురికి కాలువలో అతడి డెడ్‌బాడీని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ప్రమాదవశాత్తు అతడు డ్రైనేజీలో పడి ఉంటాడని కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

మెడికల్ కాలేజీలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ఖలీల్‌వాడి, జనవరి 16: నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్-8, అసోసియేట్ ప్రొఫెసర్-2, అసిస్టెంట్ ప్రొఫెసర్-28, ట్యూటర్-4, జూనియర్ రెసిడెంట్-18, సివిల్ అసిస్టెంట్ సర్జన్-7 పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చిందని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను నేటి నుంచి 20వ తేదీ వరకు ఉదయం పదిన్నర నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య కాలేజీలో స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఈనెల 20వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. 21వ తేదీన అభ్యర్థులకు ఇంటర్వ్యూ ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు www.gmcnzb.org వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad** agreed to accord Loan to **Shaik Irfan Hyder** S/o Shaik Abdul Aziz, Aged 34 Yrs, Occ:Business, R/o H.No.9-1-97, Mustaid Pura, Nizamabad (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(07) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Open Plot No.20 measuring 100.00 Square yards or 83.61 Square meters being part of the land comprised in Survey No.2279/2 of Nizamabad Shivar, Mandal and District Nizamabad, in Ward No.10, Block No.13 situated at Shamshabad Colony, behind Baban Sahab Pahadi, Nizamabad within the Municipal Corporation limits of Nizamabad, Regn.Sub Dist and Dist.Regn.Nizamabad

Bounded as below: North : Plot No.21, **South :** Plot No.19, **East :** 25'-0" wide road, **West :** Plot No.25

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell: 9848094409

క్రీడలపైనా ఆసక్తి చూపాలి

క్రికెట్ ఆడుతున్న పల్లె గంగారెడ్డి

ఆర్మూర్‌టౌన్/కంఠేశ్వర్, జనవరి16: యువత విద్యతోపాటు క్రీడలపై ఆసక్తి చూపాలని జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి అన్నారు. పట్టణంలో గురువారం నిర్వహించిన ఎమ్మెల్యే కప్ టి-10 టోర్నమెంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం పల్లె గంగారెడ్డి నాయకులతో కలిసి క్రికెట్ ఆడారు.

అంకాపూర్‌లో..

సంక్రాంతి పండుగ సందర్భంగా ఆర్మూర్ మండలంలోని అంకాపూర్‌లో నిర్వహించిన కబడ్డీ పోటీలు గురువారం ముగిశాయి. పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన కొత్తపల్లి, వేల్పూర్ జట్లకు పల్లె గంగారెడ్డి నగదుతోపాటు ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ లచ్చాగౌడ్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్ రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఖాతాదారు సాగర్, ఆర్గనైజర్ సెక్రటరీ రాజేందర్, కోకిల నాగరాజు, పీడీ పవన్, జాతీయ క్రీడాకారుడు రాజ్‌కుమార్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దోమల బెడద నుంచి కాపాడండి

ముచ్కుర్‌లో కార్యదర్శికి వినతి పత్రం అందజేస్తున్న యువకులు

భీమ్‌గల్, జనవరి 16: దోమల బెడద నుంచి కాపాడాలంటూ ముచ్కూర్‌కు చెందిన యువకులు గురువారం పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. యువకులు మాట్లాడుతూ గ్రామంలో దోమల కారణంగా డెంగ్యీ, మలేరియా, చికెన్‌గున్యా ప్రబలి ప్రజలు దవాఖాన పాలవుతున్నారని వాపోయారు. గ్రామంలో చెత్త సేకరించే వాహనం వారంలో కనీసం రెండు రోజులు కూడా రావడం లేదని, వీధుల్లో చెత్త పేరుకుపోతున్నదని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రాన్ని డీఎల్‌పీవో, ఎంపీడీవోలకు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

'నిబంధనలు పాటించని వాహనదారులపై కఠిన చర్యలు'

మాట్లాడుతున్న ఎంబీఐ

బాల్కొండ, జనవరి 16: నిబంధనలు పాటించని వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్మూర్ మోటరు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వివేకానంద్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, బాల్కొండ, మెండోరా ఎస్సైలు నరేశ్, నారాయణతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు రవాణాశాఖ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోందని అన్నారు. ఇప్పటికే రోడ్డు భద్రత, ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో 113 మంది ఆఫీసర్లను రిక్రూట్‌మెంట్ చేసిందని తెలిపారు. పోలీస్, ఆర్టీఏ సంయుక్తంగా 50 శాతానికి పైగా ప్రమాదాలను తగ్గించేందుకు స్పెషల్ డ్రైవ చేపడుతున్నట్లు చెప్పారు. మైనర్లు వాహనాలు నడపరాదని అన్నారు. ప్రమాదం జరిగితే సంబంధిత వాహన యజమానుల లైసెన్స్ రద్దుతోపాటు, వెహికిల్ సీజ్ చేస్తామని, జైలుశిక్ష తప్పదని హెచ్చరించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలపై చర్యలు తీసుకుంటామన్నారు.

రేపు రక్తదాన శిబిరం - అన్నదానం

బోధన్, జనవరి 16: పట్టణంలో ఈనెల 16న ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తామని ఎన్టీఆర్ అభిమానం సంఘం అధ్యక్షుడు పల్లెంపాటి శివన్నారాయణ, కార్యదర్శి పోలిమెట్ల గాంధీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని రాకాసిపేట్ అయ్యప్ప స్వామి కమాన్ ఎదుట ఈ కార్యక్రమాలు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి రక్తదాన శిబిరం, మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదానం చేయనున్నట్లు తెలిపారు.

కళాశాల ప్రిన్సిపాల్ ఔదార్యం

బాల్కొండ, జనవరి 16: ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ రజియొద్దీన్ గురువారం విద్యార్థుల కోసం ఆట సామగ్రిని తన సొంత డబ్బులతో కొనుగోలు చేసి అందించారు. గేమ్స్ డే సందర్భంగా విద్యార్థులకు క్యారం బోర్డ్స్, క్రికెట్ కిట్స్, వాలీబాల్, ఫుట్‌బాల్, షటిల్స్, కాక్స్, వాలీబాల్, నెట్ సామగ్రిని అందించారు.

సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ నాగులపల్లి సూరజ్‌రెడ్డి

బాల్కొండ, జనవరి 16: స్థానిక పీఏసీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను చైర్మన్ నాగులపల్లి సూరజ్ గురువారం బాల్కొండలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సొసైటీ అంచెలంచెలుగా లాభాలతో ముందుకు వెళ్తున్నదని అన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

మోర్తాడ్, జనవరి 16: ఎమ్మార్పీఎస్ కమ్మర్‌పల్లి మండల కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాలెపు కిశోర్, ఉపాధ్యక్షుడిగా పత్రి శ్రావణ్, ప్రధాన కార్యదర్శిగా కొలిప్యాక బొర్రన్న, కార్యదర్శిగా దరిపెల్లి రాకేశ్, సంయుక్త కార్యదర్శిగా దేవేందర్, కోశాధికారిగా పొడేటి ధర్మయ్య, సలహాదారులుగా పత్రి రవి, పాలెపు రాజేశ్వర్, పాలెపు రవికిరణ్ ఎన్నికయ్యారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S. Shriram Finance Ltd, Armoor branch, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower:Chinthal Shankar** S/o. Chinthal Gangaram, Age 35 Yrs, Occ:Business, R/o. H.No.1-120, Pedda Devada, Pulkal (V) Bichkunda (M), Kamareddy (Dist) on mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised after wards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice.

SCHEDULE OF PROPERTY

The Existing Part of Open place bearing Part of G.P.No.(3-50T/4) vide Assessment No.1273, **Admeasuring (161.00) Sq.Yds or 134.61 Sq.Mtrs** situated at Indalwai Village, Mandal Indalwai, District Nizamabad, within the Grampanchayat limits of Indalwai, Regn.Sub Dist. Nizamabad Rural and Regn.Dist. Nizamabad.

Bounded as below: North: Part of Open place of Vendor Sold to Smt Allakonda Vijaya laxmi **South:** Part of Open place of Vendor (Sri Bairi Ravi) **East:** 15'-0" wide Road **West:** Ram mandir & Open Place of Gonga Gangarajam

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell: 9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S. Shriram Finance Ltd, Armoor branch, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower:Poodari Ramya** W/o. Poodari Ranjith Goud, Age 34 Yrs, Occ:Business, R/o. H.No.1-3-36, Chaitanya Nagar, Metpally Town & Mandal, Jagtial (Dist) on Mortgage of the Schedule referred plot property. of Poodari Narsa Goud S/o. Poodari Chinna Goud Alias Narsimhulu. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice.

SCHEDULE OF PROPERTY

The Manglora Tiles, Country tiles and Tin Sheet Roof house bearing Grampanchayat No.1-3-118, (1-3-136 New issued by G.P. from 1-4-1999) total site 344.88 Sq.Yards, equivalent to 288.35 Sq.Meters and built up area M.Tiles and Country Tiles 1104 Sq.feets, Tin Sheet 240 Sq.feets total plinth 1344 Sq.feets along with 150 rft Compound wall situated in Metpally Town, Gram Panchayat Metpally, Mandal: Metpally, Jagtial District, under the jurisdiction of Regn. Sub District Metpally and Registration Dist Karimanagar

Bounded as below: North: Open place of Pippera Bhumaiah, **South:** 24 fts wide road, **East:** House of Ch.Balakishan No.1-3-119, **West:** House of Poodari Satyanarayana No.1-3-117

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell: 9848094409

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలుశిక్ష

మాక్లూర్, జనవరి 16: మండల పరిధిలో మద్యంతాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఇద్దరిని గురువారం కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. వారిలో ఒకరికి రెండు రోజులు, మరొకరికి ఒకరోజు జైలు శిక్షను జడ్జి విధించారని ఎస్సై పేర్కొన్నారు.

యువతిని వేధించిన ఐదుగురిపై కేసు నమోదు

నందిపేట్, జనవరి 16: మండలంలోని సిద్ధాపూర్‌కు చెందిన ఓ యువతిని వేధించిన ఐదుగురు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి గురువారం తెలిపారు. వన్నెల్(కె), సిద్ధాపూర్‌కు చెందిన దాసరి సాయిరాం, కొండూర్ రాహుల్, బుర్రి విఘ్నేశ్, కారడి సృజన్, సలిగంటి సాయికిరణ్ బుధవారం రాత్రి యువతి వెంటపడి వేధించడంతోపాటు దాడి చేసినట్లు ఎస్సై తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

మందుబాబులకు అడ్డాగా ఓపెన్ జిమ్

ప్రహరీ లేని ఓపెన్ జిమ్

ఆర్మూర్‌టౌన్, జనవరి16: బీఆర్ఎస్ సర్కారు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఓపెన్ జిమ్‌లలో చ